తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

సోమవారం

6 మే 2024

సంపుటి : 01

సంచిక : 338

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## జూన్ 6 తర్వాత సర్దుకోవాల్సిందే

- రేవంత్‌రెడ్డి చెవులు నిక్కరించి విను
- కేసులకు భయపడను..హైకోర్టుకెళ్లి ఎదుర్కొంటా
- ఈటల బలమైన బీసీ నేత : అమిత్‌షా

తరంగాలు-హైదరాబాద్

'రేవంత్‌రెడ్డి ఇప్పుడిప్పుడే ముఖ్యమంత్రి అయ్యాడు. ఈ మధ్య నాపై కేసు ఫైల్ చేయించాడు. నేను ఆయనలా ఏడవను. కేసును హైకోర్టుకెళ్లి ఎదుర్కొంటా. రేవంత్‌రెడ్డీ చెవులు నిక్కరించి విను. తెలంగాణలో అవినీతి చేస్తున్న వారంతా జూన్ ఆరో తేదీ తర్వాత సర్దుకోవాల్సిందే' అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. తెలంగాణలో రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ పేరిట ఆర్‌ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారనీ, తెలంగాణ కాంగ్రెస్‌కు ఎన్నికల కోసం డబ్బులు సమకూర్చే ఏటీఎంగా మారిందని ఆరోపించారు. మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి టీ.ఎన్.వంశీతిలక్‌ను గెలిపించాలని కోరుతూ ఆదివారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఎన్నికల సభను నిర్వహించారు. ఈ సందర్భంగా అమిత్‌షా మాట్లాడుతూ..ఎన్‌డీఏ కూటమికి ప్రధాని అభ్యర్థిగా మోదీ ఉన్నారనీ, ఇండియా -మిగతా 2 లో



# కాంగ్రెస్ కు ఓటు తో బుద్ధి చెప్పాలి

- ఆరు గ్యారంటీలే మాయే ?
- మోడీ పనితనం బాగుంటే.. రూపాయి విలువ ఎందుకు పడిపోయింది
- గోదావరి నీళ్లు తరలించుకుపోయేందుకు మోడీ కుట్ర
- తెలంగాణ హక్కులపై పోరాడాలంటే పార్లమెంట్‌లో బీఆర్‌ఎస్ ఎంపీలుండాలి: కేసీఆర్

తరంగాలు/జగిత్యాల

"ఎప్పుడు గలగల పారే వరద కాలువకు ఏమైందో ఆలోచించాలి.. నీళ్లు లేక పొలాలు ఎందుకు ఎండిపోయినాయో రైతులు గుర్తించాలి.. కరువు తెచ్చిన కాంగ్రెస్‌కు ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధిచెప్పాలి" అని బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆది వారం రాత్రి నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు అని చెప్పి ఓటు వేయించుకుని ప్రజలను ఆగం చేశారని విమర్శించారు. ఆరు గ్యారంటీలను ఒక్కటైనా అమలు చేశారా ప్రశ్నించారు. మహిళలకు రూ.2500 ఇస్తున్నామని నిర్మల్ సభలో రాహుల్ గాంధీ చెబుతున్నారని, రాష్ట్రంలో ఏ మహిళకైన పడ్డాయా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏ ఊరికి పోయినా అక్కడి దేవుళ్లపై ఒట్టువేసి ఆగస్టు 15 తరువాత రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెబుతూ.. మరోసారి రైతులను మోసే చేసే కుట్ర చేస్తున్నారని అన్నారు. రైతుబంధు నాటువేసి పంట కోసినాక రైతు బంధు వేస్తామని సీఎం అంటున్నారని, తానేమో పెట్టుబడి సాయం కింద రైతుబంధు అందజేస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి వరికోసినాక -మిగతా 2 లో

## 9 లోపు అందరికీ రైతుభరోసా



రాష్ట్రంలో రైతు భరోసా రానివారందరికీ ఈ నెల 9లోపు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని, ఇది వరకు చెప్పినట్లుగానే ఆగస్టు 15లోపు రూ.2లక్షల రుణ మాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదని మాజీ మంత్రి కేటీఆర్ అంటున్నారని, ఆయన చీరకట్టుకొని ఆర్టీసీ బస్సు ఎక్కాలని, అక్కడ జీరో టికెట్ ఇస్తారని.. అప్పుడు అమలవుతున్నాయో లేదో ఆయనకు తెలుస్తుందని అన్నారు. ఆదిలాబాద్‌లో సిమెంట్ ఫ్యాక్టరీని -మిగతా 2 లో



## మళ్లీ మోడీ గెలిచి.. సినిమా చూపిస్తే ఘోరమే

- తెలంగాణలో కమలంపార్టీకి ఒక్క సీటూ రానివ్వం
- 200 సీట్లు వచ్చే పరిస్థితి లేక ఆ పార్టీ ఆశలు సన్నగిల్లాయి
- కాళేశ్వరం అక్రమాల్లో కేంద్రానిది ప్రధాన పాత్ర
- ప్రజా సమస్యలు విస్మరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమిస్తాం
- జాతీయ పార్టీ నిర్ణయం మేరకే భువనగిరిలో పోటీ : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు
- విభజన హామీల అమలులో నిర్లక్ష్యం

తరంగాలు-రంగారెడ్డి

పదేండ్ల బీజేపీ పాలన ట్రైలరే ఇట్లుంటే.. ఇక మళ్లీ గెలిస్తే సినిమా ప్రమాదకరంగా ఉంటుందని, దేశ ప్రజలకు భంగపాటు తప్పదని సీపీఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. అందుకే తెలంగాణలో ఒక్క సీటు కూడా బీజేపీని గెలవనీయబోమని స్పష్టం చేశారు. తాము బలంగా ఉన్న భువనగిరి పార్లమెంటు స్థానంలో మాత్రమే పోటీ చేస్తున్నామని, ఇతర ప్రాంతాల్లో ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్‌ను బలపరుస్తున్నట్టు తెలిపారు. భువనగిరి -మిగతా 2 లో



## రేపే మూడో దశ పోలింగ్

- ముగిసిన మూడో దశ ప్రచార పర్వం
- 12 రాష్ట్రాల్లో 95 స్థానాలకు పోలింగ్
- మొత్తం 1,351 మంది అభ్యర్థులు

న్యూఢిల్లీ బ్యూరో

సార్వత్రిక ఎన్నికల్లో మూడో దశ పోలింగ్ రేపు (మంగళవారం) జరగనుంది. ఈ నేపథ్యంలో ఆ యా ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం ఆదివారం సాయంత్రంతో ముగిసింది. ఈ దశలో మొత్తం 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని మొత్తం 95 లోక్‌సభ స్థానాలకు -మిగతా 2 లో

# తెలంగాణ పథకాలు దేశవ్యాప్తంగా అమలు



- రిజర్వేషన్లు తొలగించేందుకు బీజేపీ ప్రయత్నం
- బడుగు, బలహీనవర్గాల హక్కులు లాక్కొంటోంది
- రాజ్యాంగం మార్చేందుకు బిజెపి కుట్ర
- ధనికులకు రూ.16లక్షల కోట్లను మోడీ మాఫీ చేశారు
- ప్రతి మహిళా ఖాతాలో ఏటా రూ.లక్ష జమ : నిర్మల్, గద్వాల జనజాతర సభల్లో.. ఏఐసీసీ నాయకులు రాహుల్‌గాంధీ
- దేశంలో అభద్రతలో మైనార్టీలు

తరంగాలు-- ఆదిలాబాద్, మహబూబ్‌నగర్

దేశంలో బడుగు, బలహీన వర్గాలకు హక్కులు కల్పిస్తున్న రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర జరుగుతోందని, ఇదే జరిగితే రిజర్వేషన్లు తొలగిపోతాయని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. వెనుకబడిన తరగతులు, దళితులు, గిరిజనులు, -మిగతా 2 లో

# కార్పొరేట్‌లకు బీజేపీ కొమ్ము కాస్తోంది



- జీఎస్టీ తెచ్చి నిత్యావసర ధరలు పెంచింది
- అదానీ, అంబానీలను కుబేరులు చేసింది
- కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ మోసపోతాం : ఆర్‌ఎస్ ఆశీర్వాద సభలో మాజీ మంత్రి హరీశ్‌రావు

తరంగాలు- చందుర్తి

బీజేపీ కార్పొరేట్ కొమ్ముకాస్తూ అదానీ, అంబానీలను కుబేరులను చేసిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్‌కు తిట్లు, దేవుని మీద ఓట్లు అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రిని విమర్శించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి, రుద్రంగి మండలాల్లో ఆదివారం నిర్వహించిన బీఆర్‌ఎస్ ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. ప్రజలు మార్పు కోసం ఆశ పడ్డారని, కేసీఆర్ ప్రభుత్వం -మిగతా 2 లో

## రేవంత్ ప్రభుత్వాన్ని పడగొడతామనే ప్రచారం అవాస్తవం

- అధికారం కోల్పోయి కేసీఆర్ ఇష్టారీతిన ప్రవర్తిస్తున్నారు
- హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చే ప్రసక్తి లేదు
- మరోసారీ మోడీ ప్రధాని కావాలని ప్రజలు కోరుకుంటున్నారు : మీట్ ది ప్రెస్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



తరంగాలు-హైదరాబాద్

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఐదేండ్ల పాటు కొనసాగాలని బీజేపీ కోరుకుంటున్నదని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ -మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

## కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధిచెప్పాలి”

(మొదటి తరువాయి)

రైతుబంధు అందజేస్తానని అంటున్నాడని, ఇది తలాతోక లేని మాటని ఆరోపించారు. 5 ఎకరాల భూమి ఉంటేనే రైతుబంధు ఇస్తామని చెబుతున్నారని, మిగతా రైతులు ఎక్కడ పోవాలని ప్రశ్నించారు. వానాకాలం వడ్లు పోయి యాసంగి వడ్లు అమ్ముకునే టైమ్ వచ్చిందని, క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇంకెప్పుడు ఇస్తారని నిలదీశారు. తొమ్మిదేండ్లలో నిరంతరాయంగా కరెంట్, మంచినీరు సరఫరా చేశామని, కానీ ఈ నాలుగు నెలల్లో కరెంట్, నీళ్లు ఎక్కడికి పోయాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు .sంద్రంలోని మోడీ.. రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. మోడీ బలవంతుడయితే రూపాయి విలువ ఎందుకు పడిపోయిందని ప్రశ్నించారు. దేశంలోని దళితులు, మైనార్టీలు, గిరిజనులు, మహిళలకు మోడీ ప్రభుత్వం వల్ల లాభం జరిగిందా అని ప్రశ్నించారు. నరేంద్ర మోడీ గోదావరి నీళ్లను తమిళనాడు, కర్నాటకకు తీసుకుపోతానని అనేక సందర్భాల్లో బహిరంగంగానే చెబుతున్నా.. సీఎం మాత్రం స్పందించడం లేదని ఆరోపించారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఇదే ప్రపోజల్ వచ్చిందని, తెలంగాణ వాటా తేల్చిన తర్వాతే మాట్లాడుతామని, అప్పటి వరకు ఏం పీక్కుంటావో పీక్కో అని అన్నానని తెలిపారు.

## 9 లోపు అందరికీ రైతుభరోసా



(మొదటి తరువాయి)

తెరిపిస్తామని, ప్రాజెక్టులు నిర్మించి సస్యశ్యామలం చేస్తామని భరోసానిచ్చారు. ఇప్పటికే రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు ఐదింటిని అమలు చేశామని గుర్తుచేశారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి కర్రుకాల్చి వాతపెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, మంత్రి సీతక్క, తెలంగాణ జనసమితి అధ్యక్షులు కోదండరాం రెడ్డి, ఎమ్మెల్యేలు వెడ్మబొజ్జు, మేఘారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాలచారి, టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్యేలు రాథోడ్ బాపురావు, విఠల్‌రెడ్డి, కోనేరు కోనప్ప, రేఖానాయక్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.ం

## రేపే మూడో దశ పోలింగ్

(మొదటి తరువాయి)

ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 1,351 మంది అభ్యర్థులు బరిలో దిగారు. ఈ దశలో బరిలో నిలిచిన ప్రముఖులు కేంద్ర మంత్రులు అమిత్ షా (గాంధీనగర్), జ్యోతిరాదిత్య సింధియా (గుణ), బీజేపీ తిరుగుబాటు నాయకుడు కెఎస్ ఈశ్వరప్ప(షిమోగా), డింపుల్ యాదవ్ (మెయిన్‌పురి), శివరాజ్ సింగ్ చౌహాన్ (విదిశ), సుప్రియా సులే (బారమతి) తదితరులు ఉన్నారు. అలాగే ఈ దశలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీ, సమాజవాదీ పార్టీ, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీల నుంచి అభ్యర్థుల మధ్య ప్రధానంగా పోరు జరగనుంది. మరోవైపు ఇప్పటికే ఏప్రిల్ 19న తొలి దశ పోలింగ్, ఇక ఏప్రిల్ 29న రెండో దశ పోలింగ్ పూర్తి అయింది. ఓట్ల లెక్కింపు జూన్ 4న ఉంటుంది.

## కార్పొరేట్‌లకు బీజేపీ కొమ్ము కాస్తోంది

(మొదటి తరువాయి)

ఉన్నప్పుడు కరెంట్ సక్రమంగా ఉండేదని, కేసీఆర్ కిట్టు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వచ్చేదన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఏ ఒక్కటీ రాకుండా చేసిందని విమర్శించారు. ఆరు గ్యారంటీలను హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పి మాట తప్పారని ఆరోపించారు బాండ్లు బౌన్స్ అయ్యాయని అన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పారని, ఈ నాలుగు నెలల్లో ఎంతమంది మహిళలకు ఇచ్చారని ప్రశ్నించారు. బీజేపీ సిలిండర్ ధర పెంచిందని, బీడీ కట్టపై పుర్రె గుర్తు తెచ్చి బీడీ కార్మికుల పొట్టకొట్టి ఉపాధి లేకుండా చేసిందన్నారు. కేంద్రంలో మన సమస్యలపై పోరాడాలంటే కారు గుర్తుకు ఓటు వేసి బోయినపల్లి వినోద్ కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. మళ్లీ అబద్ధాల కాంగ్రెస్‌కు ఓటు వేసి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చలిమెడ లక్ష్మి నరసింహారావు, జెడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, తుల ఉమ, ఏనుగు మనోహర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

సభకు వచ్చిన మహిళకు రోడ్డు ప్రమాదం.. బీఆర్ఎస్ ఆశీర్వాద సభకు వచ్చిన మహిళకు రోడ్ ప్రమాదంలో కాలు విరిగింది. సభ ముగియగానే ఒక్కసారిగా జనం గుంపులుగా రోడ్డు దాటుతుండగా కోరుట్ల నుంచి వేములవాడకు వెళు ుండగా ఎన్‌గల్ గ్రామానికి చెందిన మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. దాంతో ఆమెను నాయకులు ఓ ప్రయివేట్ వాహనంలో వేములవాడ ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు.

# తెలంగాణ పథకాలు దేశవ్యాప్తంగా అమలు

(మొదటి తరువాయి)

మైనార్టీల హక్కులను బీజేపీ లాక్కొనే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలో రాజ్యాంగ విధ్వంసానికి, ప్రజల హక్కుల పరిరక్షణకూ మధ్య యుద్ధం జరుగుతోందని చెప్పారు. కొద్ది మంది ధనికులకు లాభం చేసేందుకే మోడీ పనిచేస్తున్నారని, 22 కార్పొరేట్ కుటుంబాలకు రూ.16లక్షల కోట్ల రుణాలు మాఫీ చేశారని, అదే తాము రైతులకు రుణమాఫీ చేస్తామంటే రైతులను సోమరిపోతులను చేస్తున్నారని మమ్మల్ని గోడీ మీడియా ప్రశ్నిస్తోందని తెలిపారు. ఆదివారం ఆదిలాబాద్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాల ఎన్నికల ప్రచారంలో భాగంగా.. నిర్మల్ జిల్లా కేంద్రం, గద్వాల జిల్లా ఎర్రవల్లి చౌరస్తా దగ్గర నిర్వహించిన ఎన్నికల జనజాతర సభలో రాహుల్ గాంధీతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ప్రధాని మోడీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేయడం అంటే రిజర్వేషన్లను తొలగించడమేనని చెప్పారు. రాజ్యాంగాన్ని కూలగొట్టడం ద్వారా బీజేపీ రిజర్వేషన్ వ్యవస్థను నాశనం చేయాలని చూస్తోందని విమర్శించారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే 50శాతం ఉన్న రిజర్వేషన్లను మరింత పెంచుతామని తెలిపారు. 80శాతం ఉన్న పేదలకు నిధులు అందించడంతో పాటు వారి హక్కులు పరిరక్షిస్తామని భరోసా ఇచ్చారు. తెలంగాణలో ఇప్పటికే ఆరు గ్యారంటీల ద్వారా వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలను దేశంలోనూ అమలు చేసేలా కృషిచేస్తామని హామీ ఇచ్చారు. కుటుంబంలోని ప్రతి మహిళ ఖాతాలో ఏడాదికి రూ.లక్ష వారి ఖాతాల్లో జమ చేస్తామని హామీనిచ్చారు. ఇందుకు సంబంధించి పేదల జాబితా తయారుచేస్తున్నామని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా డిప్లమా, డిగ్రీ, పీజీ చేసిన నిరుద్యోగ యువతకు ఏడాది పాటు శిక్షణ అందించి ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగాలు కల్పిస్తామని, బాగా పనిచేసిన వారికి ఉద్యోగాన్ని పర్మినెంట్ చేస్తామని తెలిపారు. తెలంగాణలో ఆదివాసీలకు భూమి మీద సర్వహక్కులు కల్పిస్తామన్నారు. మంత్రి సీతక్క సూచన మేరకు ఉపాధిహామీ చట్టంలో భాగంగా ప్రస్తుతం సగటు కూలి రూ.250వరకు వస్తుందని, తాము అధికారంలోకి రాగానే రూ.400 చేస్తామని చెప్పారు. మహిళల ఆదాయం రెట్టింపు చేస్తామన్నారు. ఆదిలాబాద్ నాగర్‌కర్నూల్ నియోజకవర్గాల్లో అభ్యర్థులను గెలిపించి పార్లమెంటుకు పంపించాలని పిలుపునిచ్చారు.

# జూన్ 6 తర్వాత సర్దుకోవాల్సిందే

(మొదటి తరువాయి)

కూటమికి ప్రధాని అభ్యర్థి ఎవరు? అని ప్రశ్నించారు. శరద్‌పవార్, మమతాబెనర్జీ, స్టాలిన్, ఉద్ధవ్‌ఠాక్రే, రాహుల్‌గాంధీలలో ఎవరు ప్రధాని అవుతారు? అని ప్రశ్నలు సంధించారు. ఇండియా కూటమి వస్తే ఒక్కొక్కరు ఒక్కో ఏడాది ప్రధానిగా ఉంటారన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు అవినీతి పాలనను అందిస్తే మోడీ మచ్చలేని పాలన అందించారని చెప్పారు. పదేండ్ల కాలంలో మోడీ ప్రభుత్వం పేదలకు ఇండ్లు, రేషన్, తదితరాలను ఇచ్చిందని గుర్తుచేశారు. బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ ఒక్కటేననీ, ముస్లిం ఓట్ల కోసం శ్రీరామనవమి ర్యాలీని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకున్నదని ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధికి మోడీ ప్రభుత్వం ఎంతో చేసిందనీ, జాతీయరహదారులు, రీజినల్ రింగురోడ్డు, కొత్త రైల్వేలైన్లను ఇచ్చిందని గుర్తుచేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు రిజర్వేషన్లు తెచ్చిందనీ, ఇది రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. తాము అధికారంలోకి వస్తే వాటిని రద్దు చేస్తామన్నారు. మల్కాజిగిరి నుంచి తమ పార్టీ తరఫున పోటీచేస్తున్న ఈటల రాజేందర్ బలమైన బీసీ నేత అనీ, ఆయన్ను గెలిపించాలని ప్రజల్ని కోరారు. దేశంలో ఏమూలకెళ్లినా మోడీ తిరిగి ప్రధాని కావాలని కోరుకుంటున్నారన్నారు. ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ..ఇవి దేశ భవిష్యత్తును నిర్దేశించే ఎన్నికలన్నారు. వయనాడ్‌లో ఓటమి తేలిపోయింది కాబట్టే రాహుల్‌గాంధీ రాయబరేలీలో నామినేషన్ వేశారని విమర్శించారు. రాహుల్‌గాంధీ ప్రధాని అయ్యేది లేదు..రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసేది లేదు అని దెప్పిపొడిచారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తుందనే కాంగ్రెస్ ప్రచారాన్ని తిప్పికొట్టారు. బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో సాధ్యంకాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందనీ, మరోమారు ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావాలని చూస్తున్నదని విమర్శించారు. రిజర్వేషన్లు పోతాయంటూ కాంగ్రెస్ నీచమైన ప్రచారానికి పూనుకున్నదనీ, కేంద్రంలో, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఏనాడైనా రిజర్వేషన్లను తగ్గించామా? అని ప్రశ్నించారు. సభలో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు బేతి సుభాశ్‌రెడ్డి, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

## మళ్లీ మోడీ గెలిచి..

# సినిమా చూపిస్తే ఘోరమే

(మొదటి తరువాయి)

పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఆదివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని యాచారం మండలంలోని మంతన్‌గౌరెల్లిలో ప్రారంభమైన ప్రచారం.. మాల్, నల్లవెల్లి, చింతపట్ల, కొత్తపల్లి, నానక్ నగర్, నంది వనపర్తి, చిన్న తుండ్ల, ధర్మన్నగూడ గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన రోడ్ షోల్లో రాఘవులు పాల్గొని మాట్లాడారు. అనంతరం ఇబ్రహీంపట్నంలోని పాషా నరహరి స్మారక కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోనూ ఆయన మాట్లాడారు.

పదేండ్ల మోడీ పాలనలో దేశంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయాలను నడిపిస్తోందన్నారు. దేశంలో బీజేపీ అధికారంలో ఉన్నంతకాలం రాజ్యాంగం ప్రమాదంలోకి నెట్టబడుతుందని చెప్పారు తెలుగు రాష్ట్రాలకు విభజన హామీలను అమలు చేయలేదని, రాష్ట్రాల హక్కులను కాలరాసిందని, నీటిపారుదల రంగానికి సహాయం చేయలేదని విమర్శించారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డును ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. ఉచితంగా రైతులకు ఇస్తున్న కరెంటుకు బదులు వ్యవసాయ బోర్లకు కేంద్ర ప్రభుత్వం మీటర్లను బిగించాలని విశ్వ ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం నేడు నిరుపయోగంగా మారిందన్నారు.

అవినీతి చోటుచేసుకుందని సీపీఐ(ఎం) ముందు నుంచి హెచ్చరిస్తున్నా కేంద్రం పట్టించుకోలేదన్నారు. ఈ అవినీతిలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి భాగస్వామ్యం ఉందని ఆరోపించారు. నిర్మాణానికి అనుమతులిచ్చిన సెంట్రల్ వాటర్ కమిషన్ ఎందుకు పర్యవేక్షణ చేయలేదని నిలదీశారు. కులగణననూ అంగీకరించట్లేదని తెలిపారు. దళితుల వర్గీకరణ చేస్తామని చెప్పి మందకృష్ణ మాదిగను మోడీ తన బుట్టలో వేసుకున్నారని చెప్పారు. 254 ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేస్తామని మోడీ 2018లోనే చెప్పారన్నారు. పెట్టుబడిదారులకు రూ.16 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిన ప్రభుత్వం రైతాంగం పట్ల వివక్ష చూపుతోందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుంటామన్నారు. చట్టసభల్లో నిజమైన ప్రతిపక్షం అవసరమని, ఆ పాత్ర సీపీఐ(ఎం) పోషిస్తుందని చెప్పారు. మతోన్మాదం సృష్టిస్తూ, విభజన రాజకీయాలు చేస్తున్న మోడీకి ప్రస్తుతం భయం పట్టుకుందన్నారు. అందుకే బహిరంగంగా ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతున్నారన్నారు.

ఇలాంటి సమయంలో తెలంగాణలో బీజేపీని అడుగుపెట్టనీయబోమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఆ ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సైతం పేదలపై నిర్బంధాలు ప్రయోగిస్తున్నదని తెలిపారు. జగిత్యాల మొదలుకొని

# రేవంత్ ప్రభుత్వాన్ని పడగొడతామనే ప్రచారం అవాస్తవం

(మొదటి తరువాయి)

వర్కింగ్ జర్నలిస్ట్(టీయూడబ్ల్యూజే) ప్రధాన కార్యదర్శి విరాసత్ అలీ అధ్యక్షతన నిర్వహించిన మీట్‌ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ”రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్నీ పడగొడతామనే ప్రచారంలో వాస్తవం లేదు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి ప్రభుత్వం పడగొట్టుకుంటే మాకు సంబంధం లేదు. ప్రభుత్వం పడిపోవాలని మేము కోరుకోవడం లేదు. కేసీఆర్, కేటీఆర్, రేవంత్ రెడ్డి నోర్లకు కీ నాదగ్గర లేదు. ఒక ‘కీ’ ఫాం హౌజ్‌లో ఉంటే, ఒక ‘కీ’ సోనియా గాంధీ చేతిలో ఉంది. బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో ఒక్క స్థానం వచ్చే పరిస్థితులు కనిపించడం లేదు” అని అన్నారు. ప్రజలు అవినీతి రహిత ప్రభుత్వాన్ని కోరుకున్నారని తెలిపారు. పదేండ్ల బీజేపీ పాలనలో అవినీతిపై అత్యంత కఠినంగా వ్యవహరించామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో దేశంలో అనేక చోట్ల ఉగ్రదాడులు, బాంబు పేలుళ్ల, కర్ఫ్యూలు సాధారణంగా ఉండే వన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక జీరో టాలరెస్ పద్ధతిని కొనసాగించడం వల్ల ఉగ్రవాదం పూర్తిగా తగ్గిందని చెప్పారు. రాష్ట్రంలో 25 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయడంతో పాటు రోడ్ వే, ఎయిర్‌లైన్లు తదితర అన్ని రంగాలకు పెద్దపీట వేసామని పేర్కొన్నారు. రిజర్వేషన్లను రద్దు చేస్తామని ఎవరన్నారో రేవంత్‌రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని వంద సార్లకు పైగా మార్చిన కాంగ్రెస్ పార్టీ, రాజ్యాంగం గురించి నీతులు చెబుతున్నదని విమర్శించారు. మరోసారి నరెంద్రమోడీ దేశ ప్రధాని కావాలని కోరుకుంటున్నారని తెలిపారు.

# చెన్నై షాపింగ్ మాల్ లో ఓటరు అవగాహన పోటీలు

-కొనసాగుతున్న ఓటరు చైతన్య కార్యక్రమాలు...
-స్వీప్ -2024 లో భాగం గా ఏర్పాటు....







**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

లోక్ సభ ఎన్నికల నేపద్యం లో 15-వరంగల్ లోక్ సభ నియోజక వర్గ పరిధి 105%- వరంగల్ (పశ్చిమ) నియోజక వర్గానికి సంబందించి స్వీప్-2024(సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ ఏలక్టోరల్ పార్టిసిపేషన్) అవగాహన కార్యక్రమం లో భాగం గా ఆదివారం మహా నగర పాలక సంస్థ కాజీపేట సర్కిల్ ఆధ్వర్యంలో చెన్నై షాపింగ్ మాల్ లో ఓటు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు డిప్యూటీ కమిషనర్ గోడిశాల రవీందర్ తెలిపారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ హన్మకొండ జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కార్యక్రమం లో భాగం గా ఆదివారంచెన్నై షాపింగ్ మాల్ లో విధులు నిర్వహించే సిబ్బందికి ఓటు ప్రాధాన్యతను తెలియజేయడం తో పాటు అవగాహన కోసం ఓటు చైతన్యాన్ని తెలిపే రంగవల్లిక లు మెహంది పోటీలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరిగిందని,షాపింగ్ కోసం వచ్చే ప్రజలకు ఓటు వేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి ఓటు ప్రాశస్త్యాన్ని తెలియజేయాలని, ఈ నెల 13 న జరిగే లోక్ సభ ఎన్నికల్లో 100% పోలింగ్ నమోదు అయ్యేలా ప్రతి ఒక్కరు ఓటు హక్కు ను వినియోగించుకునేలా ప్రోత్సహించాలని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం లో అధికారులు షాపింగ్ మాల్ యాజమాన్యం స్టాఫ్ పాల్గొని ఓటు హక్కు వినియోగించుకుంటాం అని ప్రతిజ్ఞ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బల్దియా రెవెన్యూ అధికారి సుదర్శన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రజిని తో పాటు చెన్నై షాపింగ్ మాల్ ప్రతినిధులు స్టాప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ నేతృత్వంలో సంక్షేమ పాలన సాధ్యం

-శ్రీదేవి నర్సింగ్ హోమ్ ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

ఎలాంటి మత విద్వేషాలు లేకుండా ప్రజలందరికీ సంక్షేమ పాలన అందించడం రాహుల్ గాంధీ తోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని ఎన్ఎస్ టీ రోడ్డు శ్రీదేవి నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఇక్కడికి విచ్చేసిన స్థానికులు, వివిధ పార్టీల నాయకులు, మేధావులను ఉద్దేశించి రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. అందరూ హస్తం గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బొల్లికొండ శ్రీదేవి, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి, మక్కా శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కడియం కావ్య గెలుపే లక్ష్యంగా ప్రచారం



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 28వ డివిజన్లో డివిజన్ అధ్యక్షుడు కురిమిళ్ళ సంపత్ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ అభ్యర్థిని అయిన డాక్టర్ కడియం కావ్య గెలుపే లక్ష్యంగా ఇంటింటికి తిరిగి భారీ మెజారిటీ కోసం గడపగడప జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేనం ప్రవీణ్ కుమార్, మాటేటి నవీన్, జలంధర్ శ్రీనాథ్ సాయిలు రమేష్ మహిళా డివిజన్ అధ్యక్షురాలు వడ్లకొండ ప్రవళిక మహిళా నాయకురాలు రేఖా మమత తో పాటు కార్యకర్తలు కొండా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కడియం కావ్య గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్ కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండా దంపతుల వీరాభిమాని కోడెం శివకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని అయిన డాక్టర్ కావ్య గెలుపే లక్ష్యంగా డివిజన్ లోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పాత కొత్త అనే విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరు కష్టపడి కడియం కావ్య ను భారీ మెజారిటీతో గెలిపించాలని అలాగే కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటుదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కత్తెరశాల శ్రీధర్, నిశాంత్, హుస్సేన్, నరేష్, రవి, సతీష్, శ్యామ్, బిక్షపతి, ఆనంద్, రేణుఖా, ఆశా, ఝాన్సీ, ఉపేంద్ర, రమాదేవి, నాగమణి, సులోచన డివిజన్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యూత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# పొరపాట్లకు తావులేకుండా ఈ వి ఎం ల కమిషనింగ్ పూర్తి చేయండి





-వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ పి ప్రావీణ్య..
-ఈవియం కమీషనింగ్ ను ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ తో కలసి పరిశీలించిన కలెక్టర్..

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

పొరపాట్లకు తావులేకుండా ఈ వి ఎం ల కమిషనింగ్ పూర్తి చేయండి: వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ పి ప్రావీణ్య పేర్కొన్నారు.మే 13వ తేదీన లోకసభ ఎన్నికల పోలింగ్ జరగనున్న దృష్ట్యా ఆదివారం వరంగల్ ఏనుమాముల మార్కెట్ లోని ఈవియం గోదాం లో నిర్వహిస్తున్న వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, అసంబ్లీ సెగ్మెంట్ల ఈవియం, వివిపాట్, సియు ల కమీషనింగ్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ తో కలసి జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ పి. ప్రావీణ్య పరిశీలించారు. ఈ సందర్బంగా వర్ధన్నపేట నియోజక వర్గానికి చెందిన 279పోలింగ్ కేంద్రాలకు సంబంధించి (20 శాతం రిజర్వుతో కలుపుకొని ) 1046 బ్యాలెట్ యూనిట్ లు, 348 కంట్రోల్ యూనిట్ లు, 390 వివిపాట్ లను 32 టెబుల్స్ ద్వారా కమీషనింగ్, అదేవిధంగా వరంగల్ తూర్పు నియోజక వర్గానికి చెందిన 230 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి (20 శాతం రిజర్వుతో కలుపుకొని ) 862 బ్యాలెట్ యూనిట్ లు, 287 కంట్రోల్ యూనిట్ లు, 322 వివిపాట్ లను 21



టెబుల్స్ ద్వారా కమీషనింగ్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నియోజక తూర్పు, వర్ధన్నపేట, వర్గాల సహాయ రిటర్నింగ్ అధికారులు అశ్విని తానాజీ వఖేడే, సిదం దత్తు, తహసీల్దార్ లుమహ్మద్ ఇక్బాల్, నాగేశ్వర్ రావు, విజయ్ ఎన్నికల

# ఎన్నికల సమయం ఆసన్నం...

## ఊపందుకున్న ప్రచారం....




**తరంగాలు/కేసముద్రం/**

మహబూబాద్ పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల సమయం ఆసన్నం అవుతున్నందున కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులుగా ముమ్మరంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం కేసముద్రం విలేజ్ కాంగ్రెస్ పార్టీ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బస్టాండ్ సెంటర్ నుండి ప్రచారం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ ఇంటింటికి వెళ్లిముమ్మరంగప్రచారంప్రకొనసాగిస్తు కాంగ్రెస్ పార్టీప్రవేశపెట్టి అమలు చేస్తున్నటువంటి పథకాల గురించి నిరుపేదలను అభివృద్ధి చేసేటువంటి ఆరు గ్యారెంటీల విధానాలను ఓటర్లకు వివరిస్తూ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్ల అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు మేకల వీరన్న యాదవ్ కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తోట వెంకన్న మండల ఓబీసీ అధ్యక్షులు చిట్ల సంపత్ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాసాడి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు భైరు వెంకన్న మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్ గ్రామ ఉపాధ్యక్షులు కత్తెరసాల శ్రీనివాస్ సీనియర్ నాయకులు లెక్కల సత్తిరెడ్డి ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి ఎన్నమాల మహేందర్ గుండులక్ష్మీనారాయణ బోళ్ళకట్టయ్య నారా బోయిన సోమయ్య కీర్తి సమ్మయ్య కీర్తి సారయ్య పెండ్యాల లక్ష్మణ్ జల్లే అనిల్ వల్లందాస్ ఎల్లయ్య కొల్లూరు కుమారస్వామి చిట్టే శ్రీనివాస్ కొల్లూరు స్వామి మంగిశెట్టి వెంకన్న ఎస్కే అంజాద్ మహమూద్ ఎల్లయ్య బన్ని వినయ్ ముడుసుల యాకయ్య బోళ్ల అశోక్ ఎస్కే యా కుబ్ అమీర్ ఎస్కే మహబూబ్ గుండెపాక మనమ్మ ఉంగరాల హైమ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో రెండు అసంబ్లీ సెగ్మెంట్ల ఇవియం ల రెండవ రాండమైజేషన్

-వరంగల్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య...
-సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సమక్షంలో పొలిటికల్ పార్టీలప్రతినిధుల అధ్వర్యంలో రెండవ ఇవియం రాండమైజేషన్..



**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని రెండు అసంబ్లీ సెగ్మెంట్ల ఇవియం ల రెండవ రాండమైజేషన్ పూర్తి చేసినట్లు వరంగల్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.ఆదివారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో సాధారణ ఎన్నిల పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సమక్షంలో వివిధ పొలిటికల్ పార్టీల ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని మిగిలిన రెండు అసంబ్లీ సెగ్మెంట్ల ఇవియం ల రెండవ రాండమైజేషన్ పూర్తి చేశారు.ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని వరంగల్ పశ్చిమ, అసంబ్లీ సెగ్మెంట్ లో గల 244 పోలింగ్ బూత్ లకు 956 బ్యాలెట్ యూనిట్లు, 305 కంట్రోల్ యూనిట్లు, 357 వివి ప్యాట్ లను,పరకాల లోని 239 పోలింగ్ బూత్ లకు 936 బ్యాలెట్ యూనిట్లు, 298 కంట్రోల్ యూనిట్లు, 351 వివి ప్యాట్ లను, బియు లు, సియు లు 125 శాతం, వివి ప్యాట్లు 140 శాతం ఆన్లైన్ ద్వారా కేటాయించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ శ్రీనివాస్, ఆర్డీఓలు సిదం దత్తు, వెంకన్న, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, పర్యవేక్షకులు విశ్వ నారాయణ, రాజకీయ పార్టీల ప్రతి నిధులు ఈ వి శ్రీనివాస్, అమరెండర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# బలరాం నాయక్ అన్న గారి గెలుపు నల్లేరు మీద నడకే

-బలరాం నాయక్ అన్న గారి గెలుపు కోసం తీవ్రంగ శ్రమించి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి, భూక్య బాలు నాయక్





**తరంగాలు /మహబూబాబాద్**
మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టి అభ్యర్థి కాబోయే కేంద్ర మంత్రి శ్రీ పోరిక బలరాం నాయక్ గారి గెలుపు నల్లేరు మీద నడకే అని ఆయనకు హైకమాండ్ టిక్కెట్ ప్రకటించిన రోజే ఆయన విజయం ఖాయం అయిందని కేవలము మెజారిటి కోరకే ఎదురుచూస్తున్నామని బలరాం నాయక్ సుమారు మూడు లక్షల పై చిలుకు భారీ మెజార్టీతో గెలిచి మరోసారి కేంద్ర మంత్రి అవుతున్నారు అని మహబబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టి అధికార ప్రతినిధి భూక్యా బాలు నాయక్ మరియు అతని అనుచరవర్గం ధీమా వ్యక్తంచేశారు ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యరం , గార్ల మండలల్లో తిరిగి కాంగ్రెస్ పార్టి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించలని ఓటర్లను వేడుకొన్నారు, మరియు వారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో వస్తుందని అందరికీ పండుగ వాతావరణం వస్తుందని మతతత్వ పార్టీ అయిన బి.జె. పి, మరియు దాని బీ.టీమ్ అయిన బి.ఆర్.యస్ పార్టీలకు పుట్టగతులు ఉండవనీ పేర్కొన్నారు అదని, అంభానిలు కేంద్ర ప్రభుత్వముతో కుముక్కై అన్యాయంగా ఆక్రమించిన జాతీయ సంపదను కాంగ్రెస్ పార్టి తిరిగి కైవసం చేసుకొని పెదాలకు సహాయం చేస్తుందనీ అన్నాను రాహూల్ గాంధి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టి కేంద్రంలో అధికారంలో వస్తుందని వారు త్వరలో ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని మన మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ కేంద్ర మంత్రిగా కాంగ్రెస్ హైకమాండ్ అవకాశం కల్పిస్తుందని అన్నారు మన ప్రియతమ ముఖ్య మంత్రి శ్రీ . ఎ.రేవంత్ రెడ్డి గారి ఆసిశీస్సుకు బలరాం నాయక్ గారి మీద పుష్కలంగా వున్నాయని మన ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని అదేవిదంగా బయ్యరంలో ఉక్కు పరిశ్రమను స్థాపించి వేలమందికి ఉద్యోగాలు కాంగ్రెస్ పార్టీయే కల్పిస్తుందని బలరాం నాయక్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# ఎమ్మార్పీఎస్ కు ఓటు వేయాలి : కందుకూరు సోమన్న

**తరంగాలు-తిరుమలగిరి**
ఎస్సీ వర్గీకరణ తోనే మాదిగల అభివృద్ధి సాధ్యమని వర్గీకరణ జరగకుండా ఇంకా ఎన్నేళ్లు రాజకీయ పార్టీలకు ఓట్లేసి గెలిపించిన మాదిగల బతుకులు మారవని ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కందుకూరి సోమన్న అన్నారు. ఆదివారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీలో 13వ వార్డులో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి (భువనగిరి పార్లమెంట్ఇన్చార్జి) కందుకూరు సోమన్న మాదిగ మాట్లాడుతూ ఉమ్మడి రిజర్వేషన్ల వల్ల మాదిగలకు గతంలో తీవ్ర అన్యాయం జరిగిందని.కేవలం వర్గీకరణ జరిగిన 4 సంవత్సరాలు కాలం మాత్రమే మాదిగ విద్యార్థులకు 22 వేల ఉద్యోగ అవకాశాలు వచ్చాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎస్సీ వర్గీకరణ సాధించుకుంటేనే మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలకు విద్య ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగంలో జనాభా నిష్పత్తి ప్రకారంగా సరైన వాటా లభిస్తుందని తద్వారా మాదిగల పేదరికం అసమానతలు తొలగిపోతాయని తెలిపారు. వర్గీకరణ చేయకుండా 10 సంవత్సరాలు మాదిగల్ని నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని మాదిగ వాడల్లో పూర్తిగా బహిష్కరించాలని తెలిపారు.



ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ జనాభాలో అత్యధిక శాతం జనాభా గల మాదిగలకు ఒక్కఎంపీ సీటు కూడా ఇవ్వకపోవడం కాంగ్రెస్ పార్టీకి సిగ్గుచేటని తెలిపారు.తెలంగాణలో మాదిగల అస్తిత్వాన్ని రాజకీయ ఉనికిని ప్రశ్నార్థకం చేస్తున్న కాంగ్రెస్ ను పూర్తిగా మాదిగలు రాజకీయ సమాధి చేయాలని విజ్ఞప్తి చేశారు.చదువుకున్న మాదిగ విద్యార్థుల మేధావులు అందరూ కలిసి మన జాతికి జరుగుతున్న అన్యాయాన్ని గ్రహించి ఈసారి ఎన్నికల్లో మన గ్రామములో మన కుటుంబంలో ఒక్క ఓటు కూడా కాంగ్రెస్,బి ఆర్ఎస్ పార్టీల కు వేయవద్దని,వర్గీకరణ సాధనకు కేంద్ర క్యాబినెట్ ఉన్నత స్థాయి కమిటీ వేసి సుప్రీంకోర్టులో లీగల్ ప్రక్రియ పూర్తి చేసిన గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి బిజెపి పార్లమెంట్ అభ్యర్థులకు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మన భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను,ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు పడిశాల ప్రశాంత్,వికలాంగుల కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు. వేముల వెంకన్న, ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి టౌన్ ఇన్చార్జి కందుకూరి మహేష్,కందుకూరి మల్లయ్య కందుకూరి యాదగిరి,వంగాల పరుశరాములు,చుక్క నాగార్జున్,కొంగరి సోమ్మల్లు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్ యువత ఆధ్వర్యంలో లక్ష విత్తనాల సేకరణ

- వనజీవి రామయ్య స్ఫూర్తితో నడుం బిగించిన యువత
- వేసవితాపం అంతకంతకూ పెరిగడంతో మార్పు నిర్ణయం
- సమాజాన్ని ఆలోచింప చేస్తున్న కార్యక్రమం



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
వనజీవి రామయ్య స్ఫూర్తితో మిర్యాలగూడ మండల కేంద్రంలోని గాంధీనగర్ కు చెందిన యువత ఆధ్వర్యంలో లక్ష విత్తనాలు సేకరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ వేసవి కాలంలో సేకరించిన వివిధ మొక్కల విత్తనాలను వర్షాకాలం వివిధ ఖాళీ స్థలలో చల్లడం జరుగుతుందనీ తద్వారా మొక్కల స్థాయి పెరగడం,పచ్చదనం పెరగడం వల్ల వేసవిలో ఎండ తీవ్రత కొంతైనా తగ్గుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని లేదంటే,ముందు ముందు ఉష్ణోగ్రతలు అంతకంతకూ పెరిగి ప్రపంచం తలకిందులు అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అవిరెండ్ల. సందీప్ కుమార్, కే.సైదులు, ద్దైద సాయినాథ్, ఉబ్బపల్లి రాజు, పవన్, కందిగంటి రమేష్ విష్ణు, రాజా తదితరులు పాల్గొన్నారు.


# తెలంగాణలో కాంగ్రెస్ నేత దారుణ హత్య బహిరంగ సభలో ఘటన



**తరంగాలు హైదరాబాద్:** తెలంగాణలో లోక్ సభ ఎన్నికల ప్రచారంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. బహిరంగ సభలో కాంగ్రెస్ నేత దారుణ హత్యకు గురయ్యారు. హైదరాబాద్ శివారు ప్రాంతమైన రాజేంద్రనగర్‌లోని హసన్‌నగర్‌లో శనివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. బహిరంగసభ మధ్యలో నుంచి తరుముకుంటూ వెళ్లి.. వెంటాడి మరీ అందరూ చూస్తుండగానే దారుణంగా గొంతు కోసి హత్య చేసినట్టు తెలుస్తోంది. దీంతో బహిరంగ సభ రాసభాసగా మారింది. భయాందోళనతో జనం పరుగులు తీశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు బాధితుడ్ని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రశాంతంగా హెూమ్ ఓటింగ్

-జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్



**తరంగాలు/మహబూబాబాద్**
మహబూబాబాద్ , డోర్నకల్ నియోజక వర్గాల పరిధిలో ఆదివారం రోజు హెూమ్ ఓటింగ్ ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు. 2024 లోక్ సభ ఎన్నికల షెడ్యూలు లో భాగంగా 85 సంవత్సరముల వయస్సు నిండిన వృద్ధులు మరియు శారీరక అంగవైకల్యం కలిగిన ఓటర్లకు ఇంటినుండి ఓటు వినియోగించుకొనే సౌకర్యం ఎన్నికల కమీషన్ ఏర్పాటు చేసిందని, మొదటి రోజు డోర్నకల్ నియోజక వర్గ పరిధిలో 85ం ఓటర్లు 84 మంది, (pwds) శారీరక అంగవైకల్యం కలిగిన ఓటర్లకు ఓటర్లు ఓటర్లు 108 మంది, అలాగే మహబూబాబాద్ నియోజక వర్గం లో 85ంఓటర్లు 90 మంది,(pwds )శారీరక అంగవైకల్యం కలిగిన ఓటర్లకు ఓటర్లు 76 మంది ఇంటి నుండి ఓటు వేసి ఓటు యొక్క ప్రాముఖ్యతను చాటుకున్నారు. రేపు రెండవ రోజు హెూమ్ ఓటింగ్ కార్యక్రమము నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి ఒక ప్రకటనల ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని ఆర్ వరలక్ష్మి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇల్లందు శాసనసభ్యులు కోరం కు పరామర్శ -సమ్మయ్య గౌడ్ చిలువేరు




తరంగాలు/కేసముద్రం/
ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య తండ్రి మరణ వార్త విని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావ్ తో కలిసి ఎమ్మెల్యే కోరం కనకయ్య ను మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని కోరారు... తుమ్మల వెంట ఖమ్మం జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి ,కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ,సామల నర్సయ్య, ఎర్రం శెట్టి అశోక్ తదితరులు ఉన్నారు.

## యాచకునికి ఆంజనేయ స్వామి భక్తుల సపర్యలు...



తరంగాలు/కేసముద్రం/
కేసముద్రం రైల్వేస్టేషన్ ప్రాంతంలో యాచకునికి ఆదివారం ఆంజనేయ స్వామి భక్తులు సపర్యలు చేశారు. మాసిపోయిన బట్టలతో గడ్డం, జుట్టు అపరిశుభ్రంగా యాచకుడు ఉండడంతో ఆంజనేయ స్వాములు స్పందించారు. సమీపంలోని క్షౌరకుడిని పిలిపించి వెంట్రుకలు శుభ్రం చేయించి, కొత్త బట్టలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అనే సూక్తిని అనుసరిస్తూ యాచకునికి సేవలందించినట్లు తెలిపారు. ఆంజనేయ స్వామి ఈ సేవ చేసేందుకు మాకు అవకాశం కల్పించినట్లుగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలదారులు ధరావత్ భీమానాయక్, పానుగంటి సుధాకర్, లాల్ సింగ్ నాయక్, ఇమ్మడి సంజీవ, శ్రీహర్ష, రణేష్ నాయక్, సంజయ్, సుధీష్ రెడ్డి పాల్గొన్నారు.

## సమస్యనాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పోలీసు అధికారులు

తరంగాలు/కేసముద్రం/
కేసముద్రం మండలంలో పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో సమస్యనాత్మక పోలింగ్ కేంద్రాలను మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు, మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, కేసముద్రం ఎస్సై వంశీధర్ పరిశీలించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై డిఎస్పి ఆదేశాలు ఇచ్చారు. ఇదిలా ఉండగా కేసముద్రం గ్రామ పరిధిలోని ఎన్టీఆర్ నగర్లో ఆదివారం ఉదయం గుడుంబా స్థావరాలపై కేసముద్రం ఎస్సై వంశీధర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని వందల లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. పలురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గ్రామ కార్యదర్శి మహేశ్వర్ మృతి



తరంగాలు-ధర్మసాగర్
రోడ్డు ప్రమాదంలో ధర్మసాగం గ్రామ పంచాయతీ సెక్రెటరీ నాగపురి మహేశ్వర్ మృతి చెందిన ఘటన ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ఓ గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై తిరిగి తన గోపాలపురం లోని నీవాసానికి వెళుతున్న క్రమంలో మార్గ మధ్యలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందారని తెలిపారు. తన మృతి పట్ల గ్రామస్తులు సామాజిక మద్యమాల్లో ప్రగాఢ సానుభూతినీ తెలియజేస్తూ తన కుటుంబానికి ఓదార్పును ఆయనకు నిత్య విశ్రాంతిని కలగాలని మనసారా కోరుకుంటున్నారు. ఈ హఠాత్పరిణామంతో ధర్మసాగర్ మండలం శోకసంద్రంలో మునిగి తేలుతుంది. తన మృతి కారణాలు

# అకాలవర్షం... రైతన్నకు తీవ్రనష్టం...




తరంగాలు/కేసముద్రం/
అకాల వర్షంతో రైతన్నకు తీవ్ర నష్టం వాటిల్లింది, రైతన్నను కాలం కూడా కనికరించకపాయ..! పంట వేసిన మొదలు కొని రైతన్నకు కంటిమీద కునుకు లేకుండా పంటను పండించేందుకు రైతు అనేకమైన ఆటుపోట్లను ఎదుర్కొనక తప్పదం లేదు. రైతు విత్తనాలు కొనేటప్పుడు కల్తీ మోసాలు.. విత్తనం వేసినాక ఎరువుల మోసాలు... పంట పండించాక అమ్ముకునే కాడ దళారుల మోసాలు.. ఇలా అడుగడుగునా రైతును దోచుకునే దళారులే ఉన్నారు తప్ప రైతు మేలుకోరే ఏ ఒక్కరూ లేక రైతు రైతు లాగానే ఉన్నాడు కటిక పేదరికంలోనే కొట్టు మిట్టాడుతున్నాడు నేడు రైతు. దళారులు మాత్రం విలాసవంతమైన రాజభోగాలు అనుభవిస్తున్నారు. ఎత్తయిన భవనాలు నిర్మిస్తున్నారు. ఖరీదైన కార్లలో తిరుగుతున్నారు. మెడలో బంగారు గొలుసులు ధరిస్తున్నారు. కానీ రైతు మాత్రం ఇంకా ఆ కటిక పేదరికంలోనే మగ్గుతున్నాడు.
రైతులు ఆరుకాలం ఎంతో కష్టపడి పంట పండించి తీరా అమ్ముకునే సమయానికి అకాల వర్షంతో రైతన్నకు తీవ్ర నష్టాలు కలిగిస్తున్నాయి రైతన్న పై కాలం కూడా కనికరించలేకపోయా ఆదివారం సాయంత్రం ఐదు నుండి ఆరు గంటల సమయంలో బీభత్సమైన ఉరుములు మెరుపులతో వర్షం కురియడంతో మార్కెట్ యార్డులో ఆరబోసినటువంటి ధాన్యము మొక్కజొన్నలు తదితర పంటలు కురిసిన వర్షానికి తడిసి ముద్దయి రైతుకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు బోరున విలపిస్తున్నారు. పంట చేనులలో ఉన్న వరి ధాన్యం మరియు మక్కలు వర్షానికి తడవడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నారు. తడిసిన ధాన్యం అమ్ముదామంటే సరైన ధర రాక తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని రైతులు కంటనీరు పెడుతున్నారు. అప్పులు చేసి పంట పెట్టుబడులు పెట్టామని ఇప్పుడు ఈ వర్షం మా రైతులను నట్టేట ముంచిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తడిసిన ధాన్యం కూడా వ్యాపారులు కొనాలని నిబంధనలు విధించినప్పటికీ మరి రైతులకు న్యాయం జరిగేలా అధికారులు రైతుల పక్షాన నిలబడి కొనుగోళ్లు జరిపించాలని రైతులు కోరుకుంటున్నారు.

# కాంగ్రెస్, బీజేపీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

-ఉద్యమకారుడు సుధీర్ కుమార్ ను గెలిపిద్దాం
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



తరంగాలు-పెద్దవంగర
కాంగ్రెస్, బీజేపీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన లోక్ సభ ఎన్నికల ప్రచారంలో ఆయన మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి, వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఉద్యమకారుడు డాక్టర్ సుధీర్ కుమార్ ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మి ప్రజలు మోసపోయారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. హామీలు అమలు కావాలంటే ప్రజలు బీఆర్ఎస్ ను గెలిపించాలన్నారు. ఉద్యమకారుడైన డాక్టర్ సుధీర్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తే వరంగల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. బీఆర్ఎస్ కు భారీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, పాలకుర్తి యాదగిరి రావు, దుంపల సమ్మయ్య, జ్ఞానేశ్వర చారి, వేముల రఘు, వేణుగోపాల్ రావు, ఎండీ షర్ఫుద్దీన్, అనపురం రవి, రెడ్యబోయిన గంగాధర్ యాదవ్, కృష్ణమూర్తి, వెంకట్ రెడ్డి, చిలుక బిక్షపతి, సుంకరి ఏసయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణ కోసం నరేంద్ర మోడీ ని గెలిపించండి

- బిజెపి వరంగల్ జిల్లా కార్యదర్శి ములుగురి శ్రీనివాస్ చౌకీదార్....



తరంగాలు /సంగెం
మండలంలోని నార్లవాయి గ్రామ బూత్ కమిటీ సభ్యులతో ఆదివారం గ్రామీణ జాతీయ ఉపాధి పథకం కూలీలకు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అందిస్తున్నటువంటి ప్రజా సంక్షేమ ఫథకాలను వివరిస్తూ గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు అన్నీ 90%నీదులు కేంద్రం ప్రభుత్వంమె ఇస్తుంది నరేంద్ర మోడీ ఈ దేశంలో నివసిస్తున్నటువంటి అట్టడుగు వర్గాల ప్రజలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు కావున భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలుపుతూ నరేంద్ర మోడీ ని మూడోసారి ప్రధానమంత్రిగా చేయాలన మీ అందరి ఆశీస్సులతో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ ని అత్యధిక మెజారీ గెలిపించాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమం పాల్గొన్నవారు బూతు ప్రధాన కార్యదర్శి తాళ్ళపెల్లి రాజమౌళి బూత్ కమిటీ సభ్యులు నాతి అనిల్ తాడెం సూరయ్య సింగిరెడ్డి రాజు దామెర్ల వీరాస్వామి ఎం మొగిలి తదితరులు పాల్గొన్నారు

## గుంటూరు పల్లెలో కాంగ్రెస్ పార్టీ డోర్ టు డోర్ ప్రచారం



తరంగాలు /సంగెం
మండలంలోని గుంటూరుపల్లి గ్రామం నందు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి ఆధ్వర్యంలో గుంటూరుపల్లి గ్రామం నందు కాంగ్రెస్ పార్టీ డోర్ టు డోర్ ప్రచారం చేపడం జరిగింది కార్యక్రమంలో సంగేమ్ మండలం ఎంపీపీ కందకట్ల నరహరి కళావతి, గుగులోతు వీరమ్మ, సంగేమ్ మహిళా అధ్యక్షురాలు సంధ్యారాణి, జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు, గుంటూరు పల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు కందిమల్ల శ్రీకాంత్, కొంగర భాస్కర్, గోపాల రాధాకృష్ణ, పాతూరి రామారావు, దండా నరేష్ ,మనుపటి సాంబమూర్తి, వార్డు సభ్యులు దండా గీతా, నల్లగుంట వార్డు సభ్యులు పసునూరి స్రవంతి, ఉపాధ్యక్షులు కొమురయ్య, భాస్కర్, పసునూరి చంటి , తదితరులు పాల్గొనడం జరిగింది

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# టెట్ పై నిర్లక్ష్యం వ్యవహరించిన విద్యాశాఖ కమీషనర్ పై చర్య తీసుకోవాలి

**-టీఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్.**

**తరంగాలు //ఖమ్మం టౌన్//**

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోభానికి కారణమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వివాదం పరిష్కారం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాశాఖ కమీషనర్ ను ఆ బాధ్యతలనుండి తొలగించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సెప్టెంబర్లో అర్థాంతరంగా నిలిచిపోయిన పదోన్నతులు కొనసాగింపుకు ఆటంకంగా ఉన్న టెట్ పై ఎన్సీటిఈ వివరణ తీసుకోవాలని పదేపదే ప్రాతినిధ్యాలు చేసిన దరిమిలా ఫిబ్రవరిలో క్లారిఫికేషన్ కోసం లేఖ వ్రాసి రహస్యంగా ఉంచారు. ప్రధానోపాధ్యాయులకు, పనిచేస్తున్న పాఠశాలల స్థాయిలో మార్పు లేనప్పుడు పదోన్నతులకు టెట్ అవసరం లేదని పేర్కొంటూ ఏప్రిల్ 8 న వచ్చిన వివరణ లేఖను వెల్లడించకుండా




ఉపాధ్యాయులందరినీ మానసికాందోళనకు గురిచేయటంతో పాటు అందరినీ టెట్ కు దరఖాస్తు చేయించటం ద్వారా లక్షల రూపాయలు వృధా చేయించారని పాఠశాల విద్యా కమీషనర్ వైఖరి పై చావ రవి మండిపడ్డారు. గత మూడు సంవత్సరాలుగా కమీషనర్ పనితీరు బాగా లేదని, ఉపాధ్యాయులు, సంఘాలు చివరికి ప్రజా ప్రతినిధులతో సైతం సరిగా వ్యవహరించటం లేదని, విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించటంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఎన్నికలు ముగిసేలోగా ఎన్సీటిఈ నుండి మరికొన్ని అంశాలపై వివరణ తీసుకుని ఎన్నికలు ముగిసిన వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని రవి డిమాండ్ చేశారు. సెప్టెంబర్ లో బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని, విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాలల్లో విద్యావాలంటీర్లను నియమించి కొరత లేకుండా చూడాలని, సర్వీసు పర్సన్స్ ను నియమించాలని గిరిజన సంక్షేమ పాఠశాలల్లో నూతన ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని, గురుకులాల్లో బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న నాలుగు వాయిదాల డిఎ ను విడుదల చేయాలని, గత పిఆర్సీ బకాయిలతో సహా ట్రెజరీ ఆమోదం పొంది ఆర్థిక శాఖ వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లులన్నీ తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గాభవాని, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.వి. నాగమల్లేశ్వరరావు, పారుపల్లి.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు బుర్రి. వెంకన్న, కోశాధికారి వల్లంకొండ.రాంబాబు, కార్యదర్శులు పి.సురేష్, ఉద్దండు షరీఫ్, డి. నాగేశ్వరరావు, యస్.సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇంటింటి ప్రచారం చేపట్టడం జరిగింది



**తరంగాలు-కల్వకుర్తి**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని కల్వకుర్తి అసెంబ్లీ పంజుగుల గ్రామంలో ఇవాళ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇంటింటి ప్రచారం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి, కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ విజయ్ కుమార్ రెడ్డి, కల్వకుర్తి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పి.జంగయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి, ప్రతాపరెడ్డి, నాని కుమార్ సైదులు కాశన్న లక్ష్మారెడ్డి పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈవీఎం మిషన్ లో 4వ నెంబర్ పై నొక్కి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ డా.మల్లు రవి ని గెలిపించాల్సిందిగా కోరడం జరిగింది

# కొమ్మాలలో ఇంటింటి కి కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డులు పంపిణీ

**జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి. ప్రభాకర్...**

**తరంగాలు /సంగెం**

గీసుకొండ మండలం ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఆదివారం కొమ్మాల గ్రామంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి అధికారంలోకి రాగానే చేపట్టబోయే సంక్షేమ పథకాల గ్యారంటీ కార్డులను పంచుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటేయాలని కోరుతూ గ్యారంటీ కార్డులను పంచుతూ ఇంటింటికి తిరగడం జరిగింది అనంతరం జిల్లా కాంగ్రెస్



నాయకులు సాయిలి ప్రభాకర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదు కులాల మధ్య మతాల మధ్య మత విద్వేషాలను రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని బిజెపి ప్రయత్నం చేస్తుంది బిజెపి ఈ దేశానికి ప్రమాదకరం కాబట్టి ఈ దేశానికి స్వతంత్రం తెచ్చిన కాంగ్రెస్ పార్టీకి అదేవిధంగా తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని సాయిలి.ప్రభాకర్ కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తోగిటి. బ్రహ్మాచారి కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నాగారపు. స్వామి మరకాల మోహన్ రెడ్డి బట్ట మేకల రాజయ్య తాళ్ల పెల్లి మల్లయ్య జల్లెల్ల రవి మారబోయిన అశోక్ కోడిగుడ్ల. అశోక్ తాళ్ల పెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ఈర్లపల్లి బొందయ్యకు ఘన నివాళి



**తరంగాలు-వలిగొండ రూరల్**

సుంకిశాల గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ ఈర్లపల్లి బొందయ్య మృతి చెందడంతో సీపీఐ(ఎం)పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య ,కొండమడుగు నర్సింహ, జగదీష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహంపై ఎర్రజెండాను కప్పి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. బొందయ్య అంత్యక్రియల కోసం వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం సీపీఐ(ఎం)నాయకులు సుంకిశాల మాజీ సర్పంచ్ పైళ్ల సంధ్యారాణి ఉపేందర్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు పగిళ్ళ లింగారెడ్డి , మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య ,బుగ్గ చంద్రమౌళి ,పోచం పల్లి మండల నాయకులు ప్రసాదం విష్ణు, శాఖ కార్యదర్శి గూడూరు వెంకట్ రెడ్డి, సహాయ కార్యదర్శి మంగ బాలయ్య, నాయకులు వేముల నాగరాజు, కాటపల్లి వెంకటేశం, గోపగాని కుమార్, వేముల జ్యోతిబస్, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బొందయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి - సీపీఐ(ఎం) ఎండ తీవ్రత వల్ల తట్టుకోలేక మృతి చెందిన బొందయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని, వారి కుటుంబానికి ప్రభుత్వం తరపున పరిహారం అందించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు.

# చామల గెలుపు కోసం చల్మెడ లో జితేందర్ రెడ్డి ఇంటింటి ప్రచారం

**- బీజేపీ, బీఆర్ఎస్ మాయమాటలను నమ్మొద్దు**
**- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వేంరెడ్డి జితేందర్ రెడ్డి**

**తరంగాలు-మునుగోడు**



కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వేంరెడ్డి జితేందర్ రెడ్డి ఆదివారం మండలంలోని చల్మెడ గ్రామంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రజలకు చేసిన మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుందని అన్నారు . లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకునేందుకు ఎమ్మెల్యేకు తోడుగా ఎంపీ ని గెలిపించుకుంటే నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసుకోవచ్చని అన్నారు . బిజెపి బీఆర్ఎస్ చెప్పే మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో బాతరాజు సత్తయ్య , కొంక చంద్రయ్య , ఉప్పర బోయిన నర్సింహా , కొంక శంకర్, గాదెపాక యాదయ్య, రమేష్, నర్సింహా, సైదులు, రామకృష్ణ, లింగస్వామి, సీపీఐ నాయకులు లాలయ్య యాదయ్య, బి యాదయ్య , పి గాలయ్య, పగిళ్ల శ్రీరాములు, కర్నాటి రామకృష్ణ గౌడ్, గాదెపాక శరత్, కొంక రవి, కట్ట పెంటయ్య, కట్ట దశరథ్ తదితరులు ఉన్నారు.

# అరుణోదయ రామారావుకు జోహార్లు

**తరంగాలు- సూర్యాపేట కలెక్టరేట్**




అమరుడు కామ్రేడ్ అరుణోదయ రామారావు 5 వ వర్ధంతి సందర్భంగా ఆదివారంం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో తన చిత్ర పటానికి పులా మాల వేసి నివాళ్లు అర్పించడం జరిగిందనీ సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామిక సంస్కృతి రంగంలో గత నలభై ఐదు సంవత్సరాలుగా ప్రముఖుల పాత్రలో మొదటి వరుసలో నిలిచి అరుణోదయ సాంస్కృతిక సంస్థ పేరునే ఇంటిపేరుగా చేసుకొని విప్లవ శ్రేణుల్లోని కాక ప్రజలలో కూడా గుర్తింపు పొందిన అరుణోదయ రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబొయిన కిరణ్, సాయబు హుసేన్, గజ్జల మల్లా రెడ్డి, రామ చారి తదితరులు పాల్గొన్నారు.

# 36 మంది వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకున్నారు



**తరంగాలు-చౌటుప్పల్ రూరల్**

చౌటుప్పల్ మండలంలో వృద్ధులు దివ్యాంగులు (85) సంవత్సరాలు దాటిన వారు 41 మంది ఓటర్లుగా ఉన్నారు. 36 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఒక ఓటరు చనిపోగా నలుగురు హాస్పిటల్లో ఉండటంతో ఓటును వినియోగించుకోలేదు. ఆదివారం ఓం ఓటింగ్ కార్యక్రమంలో భాగంగా 85 సంవత్సరాలు దాటిన వృద్ధులకు మరియు దివ్యాంగులకు ఇంటింటికి తిరిగి ఓటు వేయించడం జరిగినది. చౌటుప్పల్ మండలంలో దేవలమ్మ నాగారం దండు మల్కాపురం తూప్రాన్ పేట తంగడపల్లి తదితర గ్రామాలకు చెందిన వృద్ధులకు చివరి రోజు ఓం ఓటింగ్ ద్వారా 20 మందితో ఓటు వేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి శ్రీనివాస్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కొప్పులు సుధాకర్ రావు మైక్రో అబ్జర్వేర్ నవీన్ పోలీస్ కానిస్టేబుల్ సందీప్ తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఆజాం బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు


# ఓటు ప్రాముఖ్యతపై టీం వన్ కళాజాత బృందంతో అవగాహన

**తరంగాలు-మల్హార్ రావు**



ఓటుహక్కు ఉన్న ప్రతిఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలంటూ కళాజాత బృందాల ద్వారా ప్రభుత్వం ఓటుహక్కు ప్రాముఖ్యతపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంథని నియోజకవర్గంలోని గుడారం గ్రామంలో పెద్దపల్లి టీం వన్ పోగ్రామ్ కళాజాత బృందం సభ్యులు సలేంద్ర రాజన్న యాదవ్, జనగామ రాజనర్సు, ఉదునూరి పద్మ, కొంద్ర వెంకన్న, బుర్ర శంకర్, శ్రావణ్, మల్లేష్, రమ తదితర కళాకారులు ఓటుహక్కు దాని ప్రాముఖ్యతపై అవగాహన నిర్వహించారు. మతం, వర్గం, జాతి, కులం, బాష ప్రలోభాలకు ఒత్తిడి కాకుండా నిజాయితీగా ఓటు వేయాలని ఆటపాటలతో వివరించారు. ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయడంతోపాటు బంధు మిత్రులతో ఓటు వేయించాలన్నారు.

# వర్షం.. చల్లబడిన వాతావరణం



**తరంగాలు-తాడ్వాయి**

మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం సాయంత్రం సమయం 3 గంటల నుండి నాలుగు గంటల వరకు, ఒక గంట ఉరుములు, మెరుపులు, పెను గాలులతో కూడిన వర్షం ఏకధాటిగా కురిసింది. ఈ వర్షం ప్రభావంతో 45 డిగ్రీల వరకు ఉన్న ఉష్ణోగ్రత ఒక్కసారిగా పడిపోయింది. దీంతో వేడిగాల నుంచి చల్లని వాతావరణం ఏర్పడింది. ముఖ్యంగా కాటాపూర్, బీరెల్లి, రంగాపూర్, మేడారం, ఊరటం, నార్లాపూర్ మిగతా గ్రామాల్లో కూడా, పలు ప్రాంతాల్లో ఈ వర్షం కురిసింది. గత నెల రోజులపాటు ఉష్ణోగ్రతలు భారీగా పెరగడం అందులోనూ నిన్నటి వరకు వారం రోజులపాటు 42 డిగ్రీల నుండి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతల నమోదు కావడంతో ఉక్కపోతతో పాటు, వేడి గాలుల వల్ల జనం తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. అయితే ఈ వర్షంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో ఊపిరి పీల్చుకున్నారు. 'మే' నెలలో ఈ స్థాయిలో వర్షం పడడంతో ఉష్ణోగ్రతలు ఒకసారిగా తగ్గడమే కాకుండా కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగే స్థాయిలో వర్షం నీరు ప్రవహించింది. ముఖ్యంగా మామిడి రైతులకు ఈ వర్షం ఎంతగానో ఉపయోగపడుతుంది. మామిడి పంటలో నాణ్యత పెరగడమే కాకుండా మామిడి పంటను ఆశించే చీడపీడలు కూడా వదిలిపోయే అవకాశం ఉంది. దీంతో మామిడి రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియలో పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దు

### -వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



**తరంగాలు-వనపర్తి**
ఎన్నికల్లో కీలకమైన ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వొద్దని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. ఆదివారం చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డు గోడౌన్ లో సహాయ రిటర్నింగ్ అధికారి ఎం నగేష్ పర్యవేక్షణలో, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సెక్టార్ అధికారులు ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కమీషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో కీలకమైన ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా పూర్తి చేయాలని సూచించారు. మాక్ పోలింగ్ నిర్వహించి పోలింగ్ డే కోసం ఈవీఎం లను సిద్ధం చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నాగేష్, ఎన్నికల అధికారులు, సెక్టార్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ అభివృద్ధి భరత్ ప్రసాద్ తోనే సాధ్యం

### -బీజేపీ వనపర్తి పట్టణ అధ్యక్షుడు పచ్చు రాము



**తరంగాలు-వనపర్తి**
నాగర్ కర్నూల్ లో అభివృద్ధి జరగాలంటే అది భరత్ ప్రసాద్ తోనే సాధ్యమవుతుందని బీజేపీ వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము అన్నారు. వనపర్తి పట్టణంలోని వల్లబ్ నగర్, బండారు నగర్, పీర్లగుట్ట, టీచర్స్ కాలనీలలో బిజెపి నాయకులతో కలిసి బచ్చు రాము ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో బచ్చు రాము మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోదీ అధికారంలోకి రాకుండా ఆపే శక్తి ఎవ్వరికీ లేదనీ ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు నరేంద్రమోదీ కే మా ఓటు అని బహిరంగంగా చెప్పడం శుభ పరిణామం అని అన్నారు.బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించుకొని నాగర్ కర్నూల్ పార్లమెంట్ ను అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ప్రపంచ దేశాలు మొత్తం మోదీ వైపు చూస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి శ్రీశైలం , కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి, ఏ. సీతారాములు, బండారు కుమారస్వామి, రాయన్న సాగర్ తదితరులు పాల్గొన్నారు.


## ఇంటింటికి తిరిగి బీజేపీ పార్టీకి ఓటు వేయాలని ప్రచారం



**తరంగాలు-యాచారం**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా యాచారంలోని పలు గ్రామాల్లో బిజెపి నాయకులు ఈ ఇంటింటికి తిరిగి బీజేపీ పార్టీకి ఓటు వేయాలని ప్రచారం చేశారు . ఈసందర్భంగా యాచారం మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు తాండ్ర రవిందర్ మాట్లాడుతూ... కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అని అదేవిధంగా భువనగిరి పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బుర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయమని ఎవరూ ఆపలేరని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ , ఏబీవీపీ , బిజెపి అభిమానులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ పోతుగంటి కు మద్దతు

## నడిగడ్డ హక్కుల పోరాట సమితి



**తరంగాలు-గద్వాల**
నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భారత్ ప్రసాద్కు నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు కన్వీనర్ రంజిత్ కుమార్ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి, అక్కల రమాదేవి, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ నడిగడ్డ హక్కుల పోరాట సమితి ప్రజల తరపున పోరాటం చేస్తూనే ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేసిన బిజెపి తరఫున తాము పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని అందుకోసమే బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ ని గెలిపిస్తామని దీమా వ్యక్తం చేశారు. తమ ఉద్యమాలకు బిజెపి పార్టీ మాకు వేదిక అవుతుందని తెలిపారు. ఉద్యమ కాలం నుండి తెలంగాణ వచ్చేవరకు ఉస్మానియా యూనివర్సిటీలో భరత్ ప్రసాద్ సుపరిచితుడు అని అన్నారు. తాను గతంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని తెలిపారు. ఒక జాతీయ పార్టీకి దరఖాస్తు చేసుకున్నానని అక్కడి శక్తులు తనను రాకుండా అడ్డుకున్నాయని తెలిపారు. బహుజన నాయకత్వం అంటూ బహుజనులనే మోసం చేస్తున్నారని తెలిపారు. బిజెపి పార్టీ నలుగురు బీసీలకు అవకాశం ఇచ్చిందని అందుకు బిజెపికి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఎంపీ అభ్యర్థి భారత్ ప్రసాద్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో యువతకు పెద్దపీట వేశారని తనకు ఎంపీ టికెట్ ఇచ్చి పోటీలో నిలిపారు అని తెలిపారు. తనకు జడ్పీ చైర్మన్ రాకుండా కొన్ని శక్తులు అడ్డుకున్నాయని అందుకే తాను బిజెపి పార్టీలో చేరినట్లు తెలిపారు. ప్రపంచంలో భారత శక్తిని నరేంద్ర మోడీ ముందుకు తీసుకు వచ్చారని బిజెపి 400 సీట్లు గెలిస్తే మూడవసారి మోడీ ప్రధాని అవుతారని తెలిపారు. నడిగడ్డ అభివృద్ధి చెందాలంటే బిజెపి గెలుపుతోనే సాధ్యమని ఆయన అన్నారు.

## కాంగ్రెస్‌తో సుస్థిర పాలన

### -కాంగ్రెస్ నాయకుడు నందిమల్ల చంద్రమౌళి



**తరంగాలు-వనపర్తి**
కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిరపాలన అందుతుందని కాంగ్రెస్ నాయకుడు నందిమల్ల చంద్రమౌళి అన్నారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి సూచన మేరకు ఆదివారం వనపర్తి పట్టణంలోని ఆరవ వార్డు గాయత్రి కాలనీలో ప్రముఖ వైద్యుడు పగిడాల శ్రీనివాస్ రెడ్డి తో కలిసి నందిమల్ల చంద్రమౌళి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి తరపున ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ తెలంగాణ ఆకాంక్షలను తుంగలో తొక్కిన బీఆర్ఎస్, ప్రజాసంక్షేమం మరిచి దేశ సంపదను ఆదాని, అంబానీలకు పంచి పెడుతున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలన్నారు. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని కేసీఆర్ ప్రభుత్వం అప్పులకుప్పగా మార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రం అప్పుల పాలైతే కేసీఆర్ కుటుంబం ఆస్తులను కూడబెట్టుకుందని నందిమల్ల చంద్రమౌళి ఆరోపించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను అమలు చేశామన్నారు. ఆగస్టు 15లోపు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, మహా లక్ష్మీ పథకాన్ని ఎన్నికల కోడ్ ముగియగానే తమ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రజలందరు ఆశీర్వదించి మల్లు రవిని పార్లమెంట్‌కు పంపితే కేంద్రం నుంచి నిధులు తెచ్చి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి కృషి చేస్తారన్నారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర చందర్, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్ నక్క రాములు, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, బొంబాయి మన్యంకొండ, మల్లీ రెడ్డి, రంగం రాములు, దాసు నాయక్, రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నుండి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు

**తరంగాలు-మునుగోడు**



మునుగోడు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ జక్కలి ఐలయ్య యాదవ్ టిడిపికి రాజీనామా చేసి వారి అనుచర వర్గంతో ఆదివారం మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే ప్రత్యేక క్యాప్ కార్యాలయంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం బిఆర్ఎస్, టీడీపీ, బీజేపీ నాయకులు పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా అభివృద్ధికి ఆముడు దూరంలో ఉన్న మునుగోడు నియోజకవర్గం తమ పదవి కాలంలో రాష్ట్రంలోనే ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దే బాధ్యత తమదని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ భువనగిరి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు ఆయనతోపాటు కాంగ్రెస్లో చేరిన వారు టిడిపి భువనగిరి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మక్కెన అప్పారావు , వివిధ మండలాల మండల గ్రామ నాయకులు ఉన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నారా బోయిన రవి ముదిరాజ్, కాంగ్రెస్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద లింగ యాదవ్, మాజీ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు..

## గడపగడపకు బీఆర్ఎస్ విస్తృత ప్రచారం



**తరంగాలు-తిరుమలగిరి**
బీఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో ఆదివారం బి ఆర్ ఎస్ నాయకులు మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ మోడెపు సురేందర్ లు బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ ను గెలిపించాలని కోరుతూ గడపగడపకు గత అనుభవాలను నెమరు వేసుకుంటూ బిఆర్ఎస్ గతంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ, ప్రజలకు వివరిస్తూ విస్తృత ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ గ్రామ సర్పంచ్ ఎర్ర శోభ శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ కోర్ణ ప్రవీణ్, నాయకులు నక్క దయా యాదవ్, కోటగిరి నరేష్, ఎర్ర సుధాకర్, తదితర బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఓటీటీలోకి వచ్చేసిన 'మంజుమ్మెల్ బాయ్స్'..

గత రెండు నెలల నుంచి మలయాళ సినీ పరిశ్రమ హ్యాట్రిక్ బ్లాక్?బాస్టర్లతో కళకళలాడుతున్న విషయం తెలిసిందే. 'ప్రేమలు', 'భ్రమయుగం' వంటి సినిమాలతో బ్యాక్ టూ బ్యాక్ హిట్లు కొట్టిన మాలీవుడ్ రీసెంట్‌గా 'మంజుమ్మెల్ బాయ్స్' తో ఆల్ టైం ఇండస్ట్రీ హిట్‌ను అందుకుంది. సర్వైవర్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ మూవీ ఫిబ్రవరి 22న విడుదలై ఒక్క మలయాళంలోనే రూ.200 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇక ఇదే సినిమాను తెలుగులో ఏప్రిల్ 05న విడుదల చేయగా ఇక్కడ కూడా మంచి కలెక్షన్లు రాబట్టింది. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ఈ చిత్రం మలయాళం, తెలుగు, తమిళం హిందీ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ అవుతున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. చిదంబర్ పీ పొదువల్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో శోభున్ షాహిర్ తో పాటు, శ్రీనాథ్ బాసి, బాలు వర్గేస్, గణపతి ఎస్, జూనియర్ లాల్, దీపక్, అరుణ్ ఇంకా అభిరాం ప్రధాన పాత్రల్లో నటించారు. ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 2006లో తమిళనాడు కొడైకెనాల్‌లోని గుణ గుహలలో జరిగిన వాస్తవ సంఘటన ఆధారంగా రూపొందించబడింది. ఒక ఫ్రెండ్స్ గ్యాంగ్ గుణ గుహలను సందర్శించడానికి వెళ్లగా ఆ గ్యాంగ్‌లో ఒకరు ప్రమాదవశాత్తూ లోయలో పడిపోతాడు. అయితే అతడిని కాపాడేందుకు అతని స్నేహితులు చేసిన రెస్క్యూ ఈ సినిమా స్టోరీ. అప్పట్లో సంచలనం సృష్టించిన ఈ ఘటనపై సినిమా రావడంతో ప్రేక్షకులు కాసులు వర్షం కురిపిస్తున్నారు.

# ఏంటీ.. ప్రేమలు హీరోయిన్ పేరు మమితా కాదా ..?



ఇటీవల టాలీవుడ్ ఇండస్ట్రీలో మారుమోగిన పేరు మమితా బైజు. అసలు తెలుగులో నేరుగా ఒక్క సినిమా చేయకపోయినా తెలుగు అడియన్స్ మనసు దొచుకుంది. అందం.. అంతకుమించిన చలాకీతనం.. తనదైన నటనతో కుర్రకారు ఫేవరేట్ క్రష్ లిస్ట్ లో చేరిపోయింది. ఇటీవల మలయాళం ఇండస్ట్రీలో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ప్రేమలు సినిమా.. ఇటీవల తెలుగులో రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. డైరెక్టర్ రాజమౌళి కుమారుడు కార్తికేయ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేయగా.. అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇందులో తన క్యూట్ ఎక్స్ ప్రెషన్స్ తో యువతలో విశేషమైన క్రేజ్ సంపాదించుకుంది. ఇప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీలో మమితాకు వరుస ఆఫర్స్ వస్తున్నాయి. ఇప్పటికే రౌడీ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న కొత్త ప్రాజెక్టులో ఈ బ్యూటీని ఎంపిక చేశారని టాక్ వినిపిస్తుంది. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి క్లారిటీ రాలేదు. ఇదిలా ఉంటే.. ఇప్పుడు మమితాకు సంబంధించిన ఓ న్యూస్ నెట్టింట వైరలవుతుంది. ఇన్నాళ్లు అంతా అనుకుంటున్నట్లు తన పేరు మమితా కాదని తెలిపింది. మమితా అసలు పేరు నమిత అంటూ రియల్ నేమ్ రివీల్ చేసింది. అయితే ఆసుపత్రి సిబ్బంది బర్త్ సర్టిఫికెట్ లో మమితగా నమోదు చేశారని తెలిపింది. స్కూల్లో జాయిన్ అయ్యే సమయానికీ తన పేరును తప్పుగా రాశారని గుర్తించలేదని తెలిపింది. అలాగే మమిత పేరు కాస్త విభిన్నంగా ఉందని.. అందుకే ఆ పేరును మార్చే ప్రయత్నం కూడా చేయలేదని చెప్పుకొచ్చింది. మమిత అంటే మలయాళంలో మిఠాయి అని తెలిపింది. ప్రేమలు సినిమా కంటే ముందు మలయాళంలో చాలా చిత్రాల్లో నటించింది. అంతకు ముందు షార్ట్ ఫిల్మ్స్ కూడా చేసింది. ఇప్పుడు సూపర్ హిట్ అయిన ప్రేమలు సినిమాకు తన కెరీర్ లో 16వ మూవీ అని పేర్కొంది.

# దక్షిణాది చిత్రాలకూ ఓకే



కెరీర్ ప్రారంభంలో గ్లామర్ పాత్రలు చేస్తూ యువతను ఉర్రూతలూగించిన తాప్సీ పన్ను.. ప్రస్తుతం డిఫరెంట్ రోల్స్‌తో దూసుకుపోతున్నది. బాలీవుడ్ బడా స్టార్లతోనూ స్క్రీన్ షేర్ చేసుకుంటున్నది. కొన్ని నెలల కిందట షారుఖ్ ఖాన్, తాప్సి నటించిన 'డంకీ' బాక్సాఫీస్ దగ్గర అనుకున్నంత సక్సెస్ కాలేదు. అయినా, ఆ సినిమాలో తాప్సి నటనకు మంచి మార్కులే పడ్డాయి.

ప్రస్తుతం 'ఓ లడ్‌కీ హై కహా', 'ఫిర్ ఆయీ హసీన్ దిల్‌రుబా', 'ఖేల్ ఖేల్ మే'.. సినిమాల్లో నటిస్తున్నది. బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న తాప్సి.. మంచి అవకాశాలు వస్తే దక్షిణాది చిత్రాల్లోనూ నటించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆసక్తికరమైన కామెంట్స్ చేసింది. 'ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 14 ఏండ్లు దాటాయి. ప్రతి పాత్రనూ సవాలుగా తీసుకున్నాను. చాలెంజింగ్ క్యారెక్టర్లు చేయాలని కోరుకుంటున్నా. ఈ స్థాయికి చేరుకోవడానికి ఎంతో కష్టపడ్డాను. ఒక్కో అడుగు ముందుకు వేస్తూ ఇక్కడివరకు వచ్చాను. నా శ్రమకు తగిన ఫలితం దక్కిందని అనుకుంటున్నాను. అందుకే నేను సాధించిన దానికి సంతోషంగా ఉన్నాను' అని చెప్పుకొచ్చింది తాప్సి.



# అందంఈ వయ్యారిని మనువాడిందేమో

సోషల్ మీడియాలో తన డబ్‌స్మాష్ వీడియోలతో ప్రజలను ఆకట్టుకొని బాగా ఫేమస్ అయింది వయ్యారి భామ దీప్తి సునైనా. యూట్యూబ్ లో కొన్ని కవర్ సాంగ్స్, షార్ట్ ఫిల్మ్స్ లో చేసింది. ఈ వయ్యారి చేసిన కవర్ సాంగ్స్ ప్రస్తుతం ట్రేండింగ్ లో ఉన్నాయి. డ్యాన్స్, సింగింగ్ అంటే ఆమెకు ఎంతో ఇష్టం. ఎక్కువగా మొబైల్ తో సెల్ఫీ తీసుకోవడానికి ఇష్టపడుతుంది ఈ వయ్యారి. 2018లో ప్రముఖ గేమ్ షో బిగ్ బాస్ సీజన్ 2లో కంటెస్టెంట్ గా ఆకట్టుకుంది. ఇప్పటివరకు బిగ్ బాస్ వెళ్ళివారిలో అతి చిన్న వయసు ఈమెదే. 2018లో నిఖిల్ హీరోగా నటించిన కిర్రాక్ పార్టీ అనే చిత్రంలో హీరోయిన్ ఫ్రెండ్ పాత్రలో కనిపించింది ఈ భామ. పాన్ ఇండియా స్టార్స్ ప్రభాస్, రామ్ చరణ్ లకి ఈమె వీర అభిమానని ఓ పాత ఇంటర్వ్యూలో చెప్పింది ఈ ముద్దుగుమ్మ యూట్యూబర్ షణ్ముఖ్ జస్వంత్ కొన్నాళ్ళు రిలేషన్ షిప్ లో ఉంది. కొన్ని కారణాల వల్ల 2022లో విడిపోయింది ఈ బ్యూటీ. కుడి మణికట్టుపై ఓ సింబాలిక్, ఎడమ చేతిపై 'డ్రీమ్' అని టెక్స్ట్ ఉన్న రెండు పచ్చబొట్లు ఈమె శరీరంపై ఉన్నాయి. ఎప్పుడు సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉంటుంది ఈ బ్యూటీ. తన ఫోటోలు వీడియోలతో ఎప్పుడు అభిమానులకు టచ్ లో ఉంటుంది. తాజాగా ఈ వయ్యారి భామ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలకు కుర్రాళ్ల తెగ లైక్స్ కొడుతున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**